News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :113 | ఖమ్మం | బుధవారం, జూన్ 3, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం



- తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నాం
- రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం
- తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని వెల్లడి
- పేదలను అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేయాలని నిర్ణయించామన్న సీఎం

హైదరాబాద్

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ కోటి రత్నాలవీణ అన్న రేవంత్ రెడ్డి, పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలను గుర్తు చేశారు. కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర హితం కోసం శ్రమిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్, సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను వివరాలు 2లో..



## రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ

- అత్యంత కచ్చితత్వంతో లక్ష్య ఛేదన
- సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం నుంచి రుద్రమ్-2 క్షిపణి ప్రయోగం
- అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించిన క్షిపణి



# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

- 290 పోస్టుల భర్తీకి మూడు నోటిఫికేషన్లు విడుదల
- నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పిన ప్రభుత్వం
- వివిధ శాఖల్లో 290 పోస్టుల భర్తీకి మూడు నోటిఫికేషన్లు విడుదల చేసిన టీజీపీఎస్సీ
- ఈనెల 6 నుంచి జులై 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేళ నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వివిధ శాఖల్లో టీజీపీఎస్సీ 290 పోస్టుల భర్తీకి మూడు నోటిఫికేషన్లు జారీ చేసింది. రోడ్ల భవనాల శాఖలో సివిల్ విభాగంలో 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. ఈ పోస్టులకు ఈనెల 6వ తేదీ నుంచి వచ్చే నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు వివరాలు 2లో..



## బ్లాక్ అండ్ వైట్ సూట్ వేసుకోవడానికి కారణం ఇదే

- డ్రెస్‌కోడ్‌పై సీఎం విజయ్ క్లారిటీ!
- ముఖ్యమంత్రి అయ్యాక విజయ్ తొలి బహిరంగ సభ
- డీఎంకే దుష్ట శక్తి, అన్నాడీఎంకే పతనమైన శక్తి అంటూ ప్రతిపక్షాలపై సీఎం ఫైర్!
- తమిళనాడు ప్రజలు తనను కేవలం ముఖ్యమంత్రిని చేయలేదు
- రాష్ట్రానికి 'ప్రథమ సేవకుడిని' చేశారు

# కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా సిద్ధరామయ్య నియామకం

### సీడబ్ల్యూసీ సభ్యుడిగా సిద్ధరామయ్యను నియమించిన అధిష్ఠానం

కర్ణాటక సీఎం పదవికి రాజీనామా చేసిన సిద్ధరామయ్యకు కాంగ్రెస్ పార్టీ కీలక పదవి ఇచ్చింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సభ్యుడిగా నియమించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు.



# తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదు



- తెలంగాణ కాంగ్రెస్ నేతలపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆగ్రహం
- రాష్ట్రానికి అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదని ధ్వజం
- తెలంగాణలో ప్రజలు నమ్మేవరకు పనిచేస్తామని ప్రకటన
- తెలంగాణలో జనసేన ఉంటుంది - మేం పోటీచేసి తీరుతాం
- 2029 ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటన
- బీజేపీ తనతో కలిసి వస్తుందో లేదో తెలియదని వెల్లడి
- జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ వాదం మాట్లాడవచ్చా



## 'మక్కల్ శక్తి అయ్యక్కం' అన్నామలై కొత్త పార్టీ పేరు ఇదేనా?

- పుట్టినరోజు నాడే ముహూర్తమా?
- అన్నామలై కొత్త పార్టీని పెట్టబోతున్నట్లు తమిళనాడులో జోరుగా ప్రచారం
- తన పుట్టిన రోజు నాడు కొత్త పార్టీని స్థాపిస్తారని ఊహాగానాలు
- మరో రెండు రోజుల్లో రానున్న క్లారిటీ

# మహిళా శక్తి సూపర్ బజార్లు

- స్వయం సహాయక సంఘాల మహిళలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త అందించింది
- వారితో సూపర్ బజార్లను ఏర్పాటు చేయించనుంది
- మహిళా సంఘాలకు వీటి బాధ్యతలను అప్పగించనుంది
- మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.
- ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టనున్నారు.



హైదరాబాద్

డ్వాక్రా మహిళలకు చేయూత అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలను చేపడుతోంది. అందులో భాగంగా మరో ముందడుగు వేసింది. ఇప్పటికే మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ బస్సులు నడుస్తుండగా.. వారిని ప్రోత్సహించేందుకు మరో ప్రణాళిక రచించింది. అదేంటంటే.. వివరాలు 2లో..

## భారత్-నేపాల్ సరిహద్దు వివాదం

- మూడో పక్షం జోక్యానికి నో ఛాన్స్?
- నేపాల్‌తో బార్డర్ విషయంపై స్పందించిన భారత్
- పొరుగు దేశం నేపాల్‌తో సరిహద్దు వివాదాల పరిష్కారానికి తృతీయ పక్షాలు అవసరం లేదని వెల్లడి
- ఇరు దేశాల ద్వైపాక్షిక యంత్రాంగాలు ఉన్నాయన్న ఇండియా



# తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదు



ఆంధ్రలో తనను తిరగనివ్వం అంటే వారాహికి అనుమతి ఇచ్చింది తెలంగాణ ప్రజలేనని జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తనకు ఎన్నోసార్లు తెలంగాణ ప్రజలు అండగా నిలిచారని కొనియాడారు. తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలని తమ నాయకులు చాలాసార్లు అడిగారని గుర్తు చేశారు. ఆంధ్రలోనే అధికారం కోరుకోని వాడిని, తెలంగాణలో అధికారం ఎందుకు కోరుతానని ప్రశ్నించారు. తనకు అధికారంపై ప్రేమ కాదని, మార్పుపై ప్రేమ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదు**

తెలంగాణ ప్రజలకు ఆంధ్రపై విద్వేషం లేదని పవన్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఒక్క ఏపీ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదని, హైదరాబాద్‌లో ఎలా అడుగుపెడతావని, ఇక్కడ మీకేం పని అని అడుగుతున్నారని తెలిపారు. తనను అడిగేందుకు మీరు ఎవరు? ప్రశ్నించారు. బెదిరించే వాళ్ల అయ్య జాగీరా తెలంగాణ అని నిలదీశారు. బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదని పేర్కొన్నారు. తనకు తెలంగాణలో కంటే ఆంధ్రలోనే బెదిరింపులు ఎక్కువని గుర్తు చేశారు. తెలంగాణ అద్భుతంగా ఉండాలని కోరుకునే వాడినని, తన ఇంటి అడ్రస్ అందరికీ తెలియాలనే ప్రెస్‌మీట్ ఇక్కడ పెట్టానని పేర్కొన్నారు. మీ ఇష్టానికి మాట్లాడితే తాను భయపడాలా అని నిలదీశారు.

**ప్రతి సమస్యకు ఆంధ్రవారే కారణమా?**

తాను ఇప్పటివరకు ఒక్క తెలంగాణ నాయకుడిని కూడా ఒక్క మాట అనలేదని, తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని, ఎన్నోసార్లు తగ్గి ఉన్నానని గుర్తు చేశారు. ఒక విశ్లేషకుడి వ్యాఖ్యల వల్ల గొడవ మొదలైందని అన్నారు. ఆ విశ్లేషకుడిపై కేసులు పెట్టిన విషయం మొదట్లో తనకు తెలియదని గుర్తు చేశారు. తనకు తెలిశాక కేసులు వద్దు వదిలేయమని చెప్పానని, ఆ తర్వాత ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టి తనని తిట్టారని తెలిపారు. తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రవారే కారణమా అని నిలదీశారు.

**ఉరితీసినా తప్పులేదు**

ప్రత్యేక తెలంగాణ కోరుకున్న మర్రి చెన్నారెడ్డి వల్లే సినీ ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిందని , తెలుగు ప్రజలు 50 ఏళ్లు కలిసి ఉన్న రాజధాని హైదరాబాద్ అని పవన్ గుర్తు చేశారు. తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదని అన్నారు. పాలకులు వేరు, ప్రజలు వేరు, పాలకులను తిట్టండి.. ప్రజలను కాదని అన్నారు.

**ఆ భూమి మీరే తీసుకోండి**

దేశంలో ఎన్నో ప్రాంతాల్లో తెలుగు వారు ఉన్నారని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. అక్కడి ప్రజలు మన తెలుగు ప్రజలను పంపిస్తే మన పరిస్థితి ఏంటి? ప్రశ్నించారు. తాను చెరువును ఆక్రమించుకున్నాననే ఆరోపణలు వస్తున్నాయని, సీఎంకు చెబుతున్నా తాను కబ్జా చేసినట్లు తేలితే మీరే తీసుకోండని సూచించారు. ఇలాంటి విశ్లేషకుల వల్లే కమ్యూనిజం చచ్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గద్దర్ బతికున్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారని నిలదీశారు. గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే 2 రోజుల్లో కొనిచ్చానని అన్నారు. గద్దర్ బతికి ఉన్న రోజుల్లో ఆయనకు మీరు ఏం చేశారు? ప్రశ్నించారు. తనకు ఎంత నిబద్ధత లేకపోతే కొండగట్టుకు రూ.30 కోట్లు ఇప్పిస్తా, తనకు ఎంత నిబద్ధత లేకపోతే వరదల సమయంలో రూ.కోటి విరాళం ఇస్తానని పేర్కొన్నారు.

మొదటి కేసు తెలంగాణలోనే నమోదైంది : వైఎస్ఆర్ బతికి ఉన్నప్పుడు మీ గొంతులంతా ఏమయ్యాయని పవన్ నిలదీశారు. తనపై మొదటి కేసు తెలంగాణలోనే నమోదైందని గుర్తు చేశారు. మీరు మమ్మల్ని భయపెట్టాలని చూస్తే భయపడే వాళ్లం కాదని స్పష్టం చేశారు. నువ్వు తెలంగాణలో ఎలా తిరుగుతావని కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని, వైఎస్ బతికి ఉన్నప్పుడు ఇదే కాంగ్రెస్ నేతలు ఊడిగం చేశారని, తెలంగాణకు వ్యతిరేకమని వైఎస్ బహిరంగంగా చెప్పినా ఆయనకే ఊడిగం చేశారని అన్నారు.

కాంట్రాక్టర్లు రెండు ప్రాంతాల్లో బాగానే ఉన్నారు : కేసీఆర్ ఏపీలో బీఆర్ఎస్ శాఖ పెట్టినప్పుడు స్వాగతించామని, జనసేన మాజీ నాయకులను బీఆర్ఎస్‌లోకి తీసుకున్నా స్వాగతించానని గుర్తు చేశారు. కేవలం 2 వేల మందితో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇవ్వరా?, విశ్లేషకులు ఇష్టానుసారం మాట్లాడినా తమ అభిప్రాయం చెప్పకూడదా? అని ప్రశ్నించారు. ఆంధ్రలో తెలంగాణ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారని, తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లు కూడా బాగానే ఉన్నారని పేర్కొన్నారు.

"వైఎస్ఆర్ బతికి ఉన్నప్పుడు మీ గొంతులంతా ఏమయ్యాయి. నాపై మొదటి కేసు తెలంగాణలోనే నమోదైంది. మీరు మమ్మల్ని భయపెట్టాలని చూస్తే భయపడే వాళ్లం కాదు. నువ్వు తెలంగాణలో ఎలా తిరుగుతావని కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు. వైఎస్ బతికి ఉన్నప్పుడు ఇదే కాంగ్రెస్ నేతలు ఊడిగం చేశారు. తెలంగాణకు వ్యతిరేకమని వైఎస్ బహిరంగంగా చెప్పినా ఆయనకే ఊడిగం చేశారు"

తెలంగాణలో జనసేన ఉంటుంది – మేం పోటీచేసి తీరుతాం తెలంగాణలో జనసేన ఉంటుందని, తాము పోటీచేసి తీరుతామని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. 2029 ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో బీజేపీ తనతో కలిసి వస్తుందో లేదో తెలియదని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. పునర్నిర్మాణ సభ పేరు మా నేతలు పెట్టారని, తాను పెట్టలేదని తెలిపారు. హైదరాబాద్?లోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**విభజించిన తీరు తప్పని చెప్పా**

తాను తెలంగాణకు వ్యతిరేకిని కాదని విభజించిన తీరుకు మాత్రమే వ్యతిరేకమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశామని గుర్తు చేసుకున్నారు. తెలంగాణపై తమది కొత్తగా వచ్చిన ప్రేమ కాదని, ప్రత్యేక రాష్ట్రం కావాలన్న వాదన కంటే ముందే తాము తెలంగాణ గురించి మాట్లాడామని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలలా తిరిగిన వ్యక్తిని అని పవన్‌కల్యాణ్ తెలిపారు. ఇప్పుడు తనను విమర్శించే వాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో ఎప్పుడూ తిరగలేదని, తాను తిరిగానని అన్నారు. సామాజిక తెలంగాణ రావాలని చెప్పి మరీ వచ్చానని, పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని చెప్పానని పేర్కొన్నారు. "ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. ప్రతి సమస్య మీద మాట్లాడతాం. ప్రతి అన్యాయాన్ని ఎదుర్కొంటాం. నా తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం. మీరు బెదిరిస్తే భయపడం. తెలంగాణను వ్యతిరేకించిన వారే పదవుల్లో కూర్చొన్నారు. వ్యతిరేకించినవారే ఎమ్మెల్యేలు అయ్యారు"

**ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరం**

రాహుల్, ప్రియాంక దక్షిణాదిలో ఎక్కడైనా పోటీ చేయవచ్చా? పవన్ ప్రశ్నించారు. ఇందిరాగాంధీ మెదక్‌లో పోటీ చేశారని గుర్తు చేశారు. ప్రాంతీయ వాదమే, కాంగ్రెస్ వాదమా?, కాంగ్రెస్ పార్టీకి ఒక పద్ధతి అంటూ ఉందా?, జాతీయ పార్టీ ప్రాంతీయ వాదం మాట్లాడవచ్చా?, ఇతర రాష్ట్రాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు తీసుకుని వెళ్లాలా? అంటూ పలు ప్రశ్నలు సంధించారు. పాశం యాదగిరి వంటి వారు కూడా తనను తిడితే బాధేసిందని అవేదన వ్యక్తం చేశారు. ఇదే ఇంట్లో పాశం యాదగిరితో గతంలో చాలాసార్లు చర్చించానని గుర్తు చేశారు. మీరు భయపెట్టే కొద్దీ మా గుండె మరింత గట్టిపడుతుందని అన్నారు. తెలంగాణ నేల నేర్పించిన విలువలనే పార్టీ సిద్ధాంతాలుగా పెట్టుకున్నానని తెలిపారు. ప్రాంతీయత పేరుతో జాతీయవాదాన్ని బలహీనపరిస్తే జనసేన అంగీకరించదని స్పష్టం చేశారు. ప్రాంతీయవాదం తీసుకువస్తే దేశ సుస్థిరత దెబ్బతింటుందని అన్నారు. ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరమని వెల్లడించారు. ఇది భారతదేశం అనుకున్నారా? పాకిస్థాన్, పాలస్తీనా అనుకున్నారా? అని ప్రశ్నించారు.

**మళ్లీ గడీల పాలన తీసుకువస్తారా?**

సీపీఎం, ఎంఐఎం తెలంగాణను వ్యతిరేకించాయని, తెలంగాణ ఏర్పాటును సీపీఎం, ఎంఐఎం వ్యతిరేకించాయని పవన్ తెలిపారు. సీపీఎం, ఎంఐఎంను మీరెందుకు ప్రశ్నించరని, జనసేనను మాత్రం ఎందుకు ప్రశ్నిస్తున్నారని నిలదీశారు. తాను ప్రెస్‌మీట్ పెడితే శాంతిభద్రతల సమస్య అవుతుందా?, మళ్లీ గడీల పాలన తీసుకువస్తారా? అంటూ పవన్ ప్రశ్నించారు. చనిపోయేందుకు సిద్ధపడే పార్టీ పెట్టానని, వైఎస్ బతికి ఉన్నప్పుడు లేవని గొంతులు ఇప్పుడు లేస్తున్నాయని వెల్లడించారు.

## సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం



-మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రైతులను రుణవిముక్తి చేశాం**

ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.

**తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి**

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

**సున్నా వడ్డీ రుణాలు**

మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు.

**ఉద్యోగాల నోటిఫికేషన్లు**

న్యాయపరమైన సమస్యలు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం రేవంత్ ?రెడ్డి తెలిపారు. అత్యంత పారదర్శకంగా 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లు వస్తాయన్నారు. ఇందులో ఇంజినీరింగ్, పీసీబీ, అటవీ శాఖ, టౌన్ ప్లానింగ్, విద్యాశాఖలో ఉద్యోగాల నోటిఫికేషన్లు రానున్నట్లు వివరించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. పేదలకు సొంతిళ్లు సాకారం అనేది మాటల్లో చెప్పలేనిదని సీఎం అన్నారు. అద్దె ఇళ్ల బాధల నుంచి పేదలను విముక్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించామని వివరించారు. పేదల ఇళ్ల కోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. ఈసారి క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డులను ఇచ్చామని వెల్లడించారు. "రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం" - రేవంత్?రెడ్డి, ముఖ్యమంత్రి

## మహిళా శక్తి సూపర్ బజార్లు

-మొదటిపేజీ తరువాయి

డీమార్ట్ తరహాలోనే రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సూపర్ బజార్లను ఏర్పాటు చేయనుంది. అలాగే లాజిస్టిక్స్ హాబ్, ఆధునిక రైస్ మిల్లలను ఏర్పాటు చేయించేందుకు సిద్ధమవుతోంది. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.

మహిళా శక్తి సూపర్ బజార్ల పేరుతో సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేయించనున్నారు. అన్ని జిల్లాల్లో ఒకేసారి కాకుండా విడతల వారీగా వీటిని ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది. తొలి విడతలో ఉమ్మడి జిల్లా కేంద్రాలైన హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, సంగారెడ్డిలలో ఒక్కొక్కటి చొప్పున నెలకొల్పనున్నారు. డీమార్ట్ తరహాలోనే ఈ సూపర్ బజార్లలో అన్నీ నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయి. అలాగే ఇంట్లోకి అవసరమయ్యే పరికరాలు, వివిధ వస్తువులను తక్కువ ధరకే అందుబాటులో ఉంచనున్నారు. ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేయనున్నారు. ఆ తర్వాత మిగతా జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. సమర్థవంతంగా పనిచేస్తున్న మహిళా సంఘాలను ఈ ప్రాజెక్టు కోసం ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయి అధికారులకు సెర్ప్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయించనుంది. జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వీటిని నెలకొల్పనున్నారు. మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలు చేపడుతోంది. వ్యాపారం మొదలుపెట్టాలనుకునే మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా అందిస్తోంది.

## ఏఐతో నటి పరువు తీసే యత్నం..

**29 సోషల్ మీడియా ఖాతాలపై ఎఫ్ఐఆర్ నమోదు**

**హైదరాబాద్ :** 'కాంతార చాప్టర్-2' చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నటి రుక్మిణి వసంత్ నకిలీ వీడియోల వ్యవహారంలో బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఆమె ఫేక్ బికినీ వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్న 29 ఖాతాలపై నేడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు నటి రుక్మిణి వసంత్ ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీని ఉపయోగించి వేరొకరి శరీరానికి తన ముఖాన్ని అతికించి, ఫేక్ విజువల్స్ సృష్టించారని రుక్మిణి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చర్య తనను తీవ్ర ఇబ్బందికి గురిచేసిందని, ఉద్దేశపూర్వకంగా తన క్యారెక్టర్, ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకే ఇలా చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారునటి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు, 9 ఇన్‌స్టాగ్రామ్, 14 'ఎక్స్', 6 ఫేస్‌బుక్ పేజీలతో సహా మొత్తం 29 ఖాతాలను గుర్తించి కేసు నమోదు చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) చట్టంలోని సెక్షన్లు 66సి, 66డితో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద విచారణ ప్రారంభించారు. ఈ ఘటనపై గతంలోనే రుక్మిణి స్పందించారు. ఆన్లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న చిత్రాలు పూర్తిగా ఫేక్ అని, వాటిని ఏఐ టెక్నాలజీతో సృష్టించారని తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో స్పష్టం చేశారు. "ఇలాంటి కంటెంట్‌ను సృష్టించడం, వ్యాప్తి చేయడం బాధ్యతారాహిత్యం. ఇది వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే" అని ఆమె పేర్కొన్నారు. టెక్నాలజీని మంచి పనులకు వాడాలని, ఇలాంటి హానికరమైన కార్యకలాపాలకు కాదని ఆమె హితవు పలికారు. ఇలాంటి కంటెంట్‌ను ఎవరూ షేర్ చేయవద్దని కూడా విజ్ఞప్తి చేశారు.

రుక్మిణి వసంత్.. 2007లో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడి ప్రాణత్యాగం చేసిన అశోక చక్ర గ్రహీత, దివంగత కల్నల్ వసంత్ వేణుగోపాల్ కుమార్తె. ఆయన స్ఫూర్తిగానే 'యూరి' అనే బాలీవుడ్ చిత్రం కూడా వచ్చింది. రుక్మిణి తల్లి సుభాషిణి వసంత్ ప్రముఖ భరతనాట్య కళాకారిణి.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

-మొదటిపేజీ తరువాయి

చేసుకోవచ్చని తెలిపింది. ఈ 222 మల్టీ జోన్ పోస్టులకు అక్టోబరులో పరీక్ష ఉండే అవకాశం ఉందని వివరించింది.

రోడ్లు భవనాల శాఖలోనే ఎలక్ట్రికల్ విభాగంలో 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులకు రెండో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రస్థాయి కేడర్‌లోని ఈ 49 పోస్టులకు ఈనెల 8 నుంచి వచ్చే నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది.

**అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులు**


కాలుష్య నియంత్రణ మండలిలో 19 అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు మూడో నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రస్థాయి కేడర్‌కు చెందిన ఈ 19 పోస్టులకు ఈనెల 10వ తేదీ నుంచి వచ్చేనెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించింది. వీటి పరీక్షలు అక్టోబరులో జరిగే అవకాశముందని తెలిపింది. 2026 జులై 1 నాటికి 18 నుంచి 44 ఏళ్ల వయసువారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని టీజీపీఎస్‌సీ నోటిఫికేషన్లలో పేర్కొంది.

**ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు**

ఇప్పటికే వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 3800 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని సోమవారం టీజీపీఎస్సీ ఛైర్మన్? బుర్రా వెంకటేశం తెలిపారు. టీజీపీఎస్సీలో ప్రస్తుతం 28 రకాల పోస్టులకు ఒక్కో ఖాళీ ఉందని అన్నారు. ఇంకో 25 రకాల పోస్టుల్లో 5 కంటే తక్కువ ఖాళీలున్నాయని వివరించారు. ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదలచేసే యోచనలో ఉన్నట్లు బుర్రా వెంకటేశం వెల్లడించారు.

**పరీక్ష ముగిసిన వెంటనే మార్కులు తెలిసేలా**

పరీక్షల నిర్వహణలో లీకేజీలకు తావులేకుండా చూస్తామని టీజీపీఎస్సీ ఛైర్మన్ పేర్కొన్నారు. పరీక్షను పారదర్శకంగా



నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.? భవిష్యత్?లో పరీక్షలను ఓఎంఆర్? విధానంలో కాకుండా, కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఆ విధానంలో పరీక్షలు నిర్వహిస్తే ముగిసిన వెంటనే అభ్యర్థులకి మార్కులు తెలిసే అవకాశం ఉంటుందని వివరించారు.

**సింగిల్ ఫేజ్ పరీక్షలు నిర్వహించేలా కార్యాచరణ**

గతంలో పీఎస్సీ పరీక్ష రాస్తే 1 నుంచి 3 సంవత్సరాల సమయం పట్టిన సందర్భాలూ ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలను విశ్లేషించి సింగిల్? ఫేజ్? పరీక్షలు నిర్వహించేలా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల పరీక్ష ప్రక్రియ పూర్తయ్యే సరికి 3 నుంచి 6 నెలల సమయం మాత్రమే అవుతుందన్నారు. దీనిని మెరుగ్గా అమలు పరిచేందుకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ( సీబీటీ ) ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు.

**ప్రతిభా భారతి కార్యక్రమం**

యూపీఎస్సీకి అభ్యర్థులకు చెందిన ప్రతిభాసేతు తరహాలో రాష్ట్రంలో ప్రతిభా భారతి కార్యక్రమం నిర్వహించాలని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలువుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ ఉద్యోగాలు ఇవ్వడం వీలుకాదని బుర్రా వెంకటేశం తెలిపారు. తమది చాలా క్లిష్టమైన ఉద్యోగమని, అందరినీ మెప్పించడం సాధ్యం కాదన్నారు.

## పాతర్లపాడు గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాతర్లపాడు గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వొబినబోయిన లక్ష్మి అచ్చయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి పుష్పాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ , వార్డు సభ్యులు, సీపీఎం, బీఆర్ఎస్, సీపీఐ, బీఎస్పీ పార్టీల నాయకులు,అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యమంలో అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి స్ఫూర్తితో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు.

జై తెలంగాణ... జై జై తెలంగాణ!

అమరవీరుల త్యాగాలే తెలంగాణకు పునాదులు... వారి ఆశయాలే తెలంగాణకు దిక్సూచులుద

## ఉద్యమంల తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీలా హేమ్లు నాయక్



**గరిడేపల్లి మండలం సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న గారకుంటతండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను గ్రామ లో బిఆర్ఎస్ పార్టీ దిమ్మె దగ్గర గుగులోతు సందీప్ నాయక్అధ్యక్షతాన ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్ పిఎస్ సి యస్ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ తెలంగాణ రాష్ట్ర గేయాన్ని ఆలపించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ జెండానుఆవిష్కరించి, తెలంగాణ గీతాన్ని ఆలపించారు.తదనంతరం మాట్లాడుతూ..ఎందరో అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్రం తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎన్నో పోరాటాలు చేసి పోరాడి సాధించుకున్న స్వరాష్ట్ర మన తెలంగాణ రాష్ట్రం కానీ పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంను గద్దల చేతులకు ఇచ్చినట్టు అన్ని దొంగ హామీలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను ప్రలోభాలు పెడుతున్న చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రజలకు అనేక రకాలైన హామీలు ఇచ్చి కనీసం పేద ప్రజలకు యూరియా ఇయ్యలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని అన్నారు అదేవిధంగా అభివృద్ధిలో పోటీ పడదామని కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు గ్రామానికి ఎన్ని నిధులు వచ్చాయి మీరు ఎన్ని నిధులు తీసుకొచ్చారని పోటీ పడదామని అన్నారుమరియు గ్రామంలో కొన్ని తాటాకుచప్పుళ్లతో భయపడే ప్రసక్తిలేదని రానున్న కొద్ది రోజుల్లోనే కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అనేక రకాలైన దొంగ హామీలు ఇచ్చి నారు అని అన్నారు

కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట్రాశీ నాయక్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ నాయక్ బాలు నాయక్ టిఆర్ఎస్ నాయకులు నరేందర్ నాయక్ సర్దార్ మాజీ వార్డు మెంబర్ శ్రీను నాయక్ పాల రవీందర్ నాగు నాయక్ కోటయ్య సుక్కో నాయక్ నందా నాయక్ నెహ్రూ నాయక్ నరేష్ సైదా సాయికుమార్ నాణిక్య లింగ మహిళలు భూలి బాయి మంగతి సూరమ్మ ఈరోలితదితరులు పాల్గొన్నారు.

## చిన్న మండవ గ్రామంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చిన్న మండవలో గ్రామపంచాయతీ ఆఫీస్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు , గ్రామపంచాయతీ ఆఫీసులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ" నినాదాలతో వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రామచంద్ర రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని, అమరుల త్యాగాలను గుర్తు చేసుకుని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిధులు, నీళ్లు, నియామకాల సాధనే లక్ష్యంగా సాగిన ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు

చిన్న మండవ జిల్లా పరిషత్తు హై స్కూల్ లో హెచ్ఎం రాంబాబు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు

ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి రామకృష పంచాయతీ సిబ్బంది. ఆశా కార్యకర్త లు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థి విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అన్ని జిల్లాల్లో సమర్ధవంతంగా అమలు చేయాలి.

- గ్రామ/వార్డు సభలను విజయవంతం గా నిర్వహించాలి.
- ఓటర్ జాబితా సవరణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి.
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 02,** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా పర్యావరణ వారోత్సవాలపై సమీక్ష -- గ్రామ/వార్డు సభల నిర్వహణ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు హైదరాబాదు నుండి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అదే విధంగా పర్యావరణ వారోత్సవాల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను అన్ని జిల్లాల్లో సమర్ధవంతంగా, లక్ష్యబద్ధంగా అమలు చేయాలని సూచించారు. గ్రామ/వార్డు సభలను నిర్దేశిత తేదీలైన ఈ నెల 4, 6, 8, 10 తేదీల్లో తప్పనిసరిగా నిర్వహించాలని, దానికి అవసరమైన ఏర్పాట్లు విస్తృత స్థాయిలో చేయాలని ఆదేశించారు. ఈ సభల ద్వారా ఓటర్ జాబితా సవరణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

పంటల మార్పిడి విధానాలపై రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించాలని అన్నారు . వర్షాకాల సన్నద్ధతలో భాగంగా కాలువల శుభ్రత, నీటి నిల్వల నిర్వహణ, వరద నియంత్రణ చర్యలు ముందస్తుగా చేపట్టాలని ఆదేశించారు. పరిశుభ్రత కార్యక్రమాలు, ప్లాస్టిక్ నియంత్రణ, గ్రామీణ పారిశుధ్య బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి హరిత కవచాన్ని బలోపేతం చేయాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు. నిర్ణయించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వివరించారు.

గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ సభల ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు .పంటల మార్పిడి, వర్షాకాల సన్నద్ధత చర్యలు, పరిశుభ్రత కార్యక్రమాలు, చెట్ల పెంపకం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ జిల్లాలో అన్ని కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతంగా అమలు చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సిపిఓ సంజీవరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం...



**పెబ్బేరు మండలం జూన్/2 ( సి కే న్యూస్ )** పెబ్బేరు ఉమ్మడి మండలంలోనే ఉద్యమ కాలం నాటి మొదటి తెలంగాణ తల్లి విగ్రహానికి (08.07.2013) పూల దండలు వేసి, ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ అమరవీరులకు నివాళులు అర్పించిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు,

ఈ కార్యక్రమం లో సొప్పరి బీచుపల్లి, రవి, కురుమూర్తి, మద్దిలేటి, గోవర్ధన్, రవి, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



- జెండా ఆవిష్కరించిన జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్

**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జూన్ రెండవ తారీకు రాయని గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ ఆఫీసులో ఘనంగా తెలంగాణ వియేచనా దినోత్సవం జరుపుకోవడం జరిగింది గ్రామ సర్పంచ్ మరియు సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండు రామంజిగౌడ్ జెండా ఆవిష్కరించి ప్రజా ప్రభుత్వంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో పల్లెలన్నీ అభివృద్ధి చెందుతున్నాయని ప్రతి సర్పంచ్కి అండగా ఉండి సర్పంచుల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని వారుపలు సూచనలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్స్ అమరారపు కరుణాకర్ అమరారపు బాబు గుండు గురవయ్య తిమోతి రాజు రాచమల్ల శ్రీకాంత్ పిడమర్తి ఈశ్వరమ్మ కంపాటి రాజు గ్రామ శాఖ అధ్యక్షులు గుండు సాంబయ్య హై స్కూల్ హెడ్మాస్టర్ మండల పరిషత్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయ బృందం అంగన్వాడి టీచర్స్ గ్రామపంచాయతీ కార్యదర్శి సునీత గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది

## తిమ్మినేనిపాలెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ కొమ్ము ప్రభు జాతీయ జెండా ఆవిష్కరించి, ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు తరువాత మొక్కలు నాటడం జరిగింది వారు మాట్లాడుతూ దశాబ్దాల సుదీర్ఘ పోరాటం మరియు ప్రజల ఆకాంక్షల ఫలితం గా 2014జూన్, 2న తెలంగాణ భారతదేశం లో 29వ ప్రత్యేక రాష్ట్రం, గా అవతరించిందని, ఎందరో అమరవీరుల త్యాగాల, విద్యార్థుల, ఆత్మ సమర్పణలు, ఉద్యమకారూల, సుదీర్ఘ పోరాటాలకు స్ఫూర్తి, ప్రతీక గా నిలుస్తుందని సర్పంచ్ కొమ్ము ప్రభు గుర్తు చేశారు

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు వార్డ్ సభ్యులు షేక్ మీరా సాహెబ్ గ్రామ సెక్రెటరీ గండు శశికళ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ నబి కూచిపూడి సురేష్ షేక్ మదర్ ఆళ్ల శ్రీనివాసరావు బద్రి కాశి ఆళ్ల మాధవరావు బండి యాకోబు నంద్యాల అప్పారావు పృధ్వి శ్రీనివాసరావు షేక్ ఖాసిం అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు





## జిల్లా నూతన విద్యాశాఖ అధికారిణిగా బాధ్యతలు స్వీకరించిన డి. వసంతి..

- జిల్లా కలెక్టర్ అంకిత్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న డీఈవో...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 02,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణి గా శ్రీమతి డి. వాసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి వాసంతి ని జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ డీ శంభు ప్రసాద్ కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా జిల్లా కలెక్టర్ కి మొక్కను అందజేశారు.జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని శ్రీమతి డి. వాసంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత కులానికి ఒక న్యాయం ఆధిపత్య భావజాలం కలిగిన కులాలకు ఒక న్యాయమా...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 03,** భద్రాచలం పట్టణంలో సూపర్ బజార్ సెంటర్, రామాలయం దారిలో అక్రమ బెల్ట్ షాపులు ఉండడం వల్ల ప్రతిరోజు మద్యం బాబులతో బాటసారులు ఇబ్బందులు పడుతున్నారని సామాజిక ప్రజా ఉద్యమ నేత ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అలవాల పెరియార్ రాజా మాదిగ అన్నారు. గత వారం రోజుల క్రితం కుటుంబ పోషణ కోసం తన విధి నిర్వహణ చేస్తున్న దళిత కులానికి చెందిన వ్యక్తిని అకారణంగా, కులం పేరుతో అవమానిస్తూ దాడి చేయటం జరిగిందని అన్నారు. ఆ దారికి స్పందించి దాడి చేసిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పెట్టినందుకు పోలీస్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. కేసు నమోదు చేయడంతో పాటు తక్షణమే అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ వారికి దొరక్కుండా తప్పించుకుంటూ తిరుగుతున్న సదరు వ్యక్తిని దళిత కులాల చెందిన వారు తప్పు చేస్తే వారి కుటుంబ సభ్యులను ఏ విధంగా స్టేషన్ తీసుకొచ్చి విచారిస్తారో, అదేవిధంగా దళితుడిపై కులం పేరుతో దూషించి దాడి చేసిన వ్యక్తి కుటుంబాన్ని కూడా విచారించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

# ఐటీడీఏలో అంగరంగ వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఐటీడీఏ పిఓ
- గిరిజన సమగ్ర అభివృద్ధికి ఐటీడీఏ కృషి : పిఓ

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 02,** సుదీర్ఘ పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణాను 29వ రాష్ట్రంగా సాదించుకొని 12 వసంతాలు పూర్తిచేసుకుని 13వ వసంతంలోకి చేరుకోవడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.

మంగళవారం ఐటిడిఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, అమరవీరుల స్తూపం కు నివాళు లు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహం కు పూజలు జరిపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి, ఐటీడీఏ యూనిట్ అధికారులకు, సిబ్బందికి మరియు జాతీయ పతాక ఆవిష్కరణకు వచ్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి మీడియా మిత్రులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ

భద్రాది కొత్తగూడెం జిల్లా ఏజన్సీ ప్రాతంలోని ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలతో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం ఇంజనీరింగ్, వ్యవసాయం, మౌలిక వసతులు సాగు నీరు, త్రాగు నీరు, స్వయం ఉపాది తదితర రంగాలలో సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో నాకు అవకాశం కలిగినందున ఎంతో సంతోషిస్తున్నానని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక 13 వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రసంగించే అవకాశం కల్గినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, ఏపీ ఓ పవర్ వేణు, ఏటీడీవో పీసా అధికారి అశోక్, ఏడీఎంహెచ్వో సైదులు, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఆర్టీవో వెంకట పుల్లయ్య, ఏవో సున్నం రాంబాబు, ఎల్ టి ఆర్ డి టి మణిధర్, ఏసీఎంఓ రమేష్, జి సి డి ఓ అలివేలు మంగ తాయారు, జేడీఎం హరికృష్ణ, సిడిపిఓ రాజకుమారి, మేనేజర్ ఆదినారాయణ మరియు ఐటిడిఏ కార్యాలయం విభాగంలోని అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న పోలీస్ శాఖ.

- "బాధితుడి కుటుంబ గాధకి తల్లడిల్లిన అధికారులు."
- "కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి రూ. 20 వేల ఆర్ధిక సహాయం"
- "ప్రజా సమస్యలను తనదైన శైలిలో పరిష్కరిస్తున్న ప్రజా నేత సయ్యద్ హుస్సేన్."




**"సీకే న్యూస్ వెంకటాపురం మండల ప్రతినిధి ముల్తాని."** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని ముకునూరి పాలెం గ్రామానికి చెందిన పూసూరి జిత్తు అనే బాలుడు గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ స్థానిక పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

బాలుడి పరిస్థితిపై సానుకూలంగా స్పందించిన సి.ఐ. ముత్యం రమేష్, ఎస్.ఐ. కొప్పుల తిరుపతి రావు, మరియు సాయికృష్ణ గార్లు మానవత్వంతో ముందుకు వచ్చారు. బాలుడి కిడ్నీ చికిత్స నిమిత్తం మంగళవారం (ఈరోజు) రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. బాలుడికి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న బాలుడి పరిస్థితిని గుర్తించి ఆర్థిక సాయం అందించిన పోలీస్ అధికారులకు, చొరవ చూపిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్‌కు బాలుడి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..



**ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 02,** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో మంగళవారం ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.


అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జూలూరుపాడు మండలానికి చెందిన యెల్లంకి కలావతి (జూలూరుపాడు), కేలోత్ బాలూ (సాయిరాం తండా), బడావత్ లలిత (గుండ్లరేవు), చిమట వెంకట నరసమ్మ (సంబునిగూడెం)లకు మంత్రి మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే 478 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.51.06 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. వ్యవసాయ యాంత్రికరణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.59.53 లక్షల విలువైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కళాప్రదర్శనలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రదర్శన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతకుముందు జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో తన క్యాంపు కార్యాలయం, ఐడీఓసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదంలో మరణించిన సింగరేణి ఒప్పంద కార్మికుని కుటుంబానికి 50 లక్షలబీమా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 02,** మంగళవారం ఎస్టిపిపి లో జరిగిన ఒక కార్యక్రమం లో సింగరేణి ఒప్పంద కార్మికుని కుటుంబానికి 50 లక్షలబీమా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈడి సిహెచ్ చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేయాలి అన్న రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి యాజమాన్యం దేశంలో తొలిసారిగా 1.25 కోట్ల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని సింగరేణి సంస్థలో అమలు చేసింది. 2024లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుల చేతుల మీదుగా ప్రారంభమైన ఈ పథకం ఇప్పుడు దేశవ్యాప్తంగా బీమా రంగంలో ఒక విప్లవాత్మక చర్యగా మారిందన్నారు. బొగ్గు కంపెనీలతో పాటు, ఇతర సంస్థలు కూడా ఈ ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడానికి సింగరేణి సంస్థ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అంతేకాకుండా పొరుగు సేవల సిబ్బందికీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా 40 లక్షల రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పిస్తున్నారని తెలిపారు. ఎస్టీపీపీలో ఒప్పంద కార్మికుడిగా(డ్రైవర్ గా) పనిచేసే కంబాల రాజేష్ గత నవంబర్ లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతడు మరణించడానికి ఒక నెల ముందే పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో బ్యాంక్ ఖాతా తెరిచాడు. ఆ మరుసటి నెలలోనే రోడ్డు ప్రమాదంతో మృతి చెందగా.. ఆయన జీతం 25 వేలు ఉండటంతో బ్యాంక్ వారు రూ.50 లక్షల ప్రమాద బీమాను చెల్లించడం జరిగింది. దీంతో ఏడేళ్ల లోపు వయస్సున్న ఇద్దరు పిల్లలు, వారి జీవిత భాగస్వామి కి కొంత ఆసరాగా మారింది. ఇన్సురెన్స్ కంపని మరియు బ్యాంకు వారు సంయుక్తంగా సమగ్ర విచారణ జరిపి వారికీ చెందాల్సిన రూ.50 లక్షల ప్రమాద బీమా చెక్కు ను ఈ రోజు వారి కుటుంబం తరుపున డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కు అందించడం జరిగిందనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిఎం(పిసిఎస్, ఓ అండ్) మదన్మోహన్ , ఏజీఎం (పిసిఎస్ ) సూర్య నారాయణ రాజుగారు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎజీఎం ఖాలిద్ ఇస్మాయిల్ షేక్, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతుల, డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ అమరేశ్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భద్రాచలం గులాబీమయం.

- వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు.
- భద్రాచలంలో ఈసారి బిఆర్ఎస్ జెండా రెపరెపలు : రావులపల్లి.
- కెసిఆర్ సారే మళ్ళీ రావాలి : మానే.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 02,** భద్రాచలంలో నేడు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు గులాబీ దళం ప్రదర్శించిన భారీ శక్తికి అద్దం పట్టాయి. ఉద్యమ పురిటిగడ్డపై రెపరెపలాడిన గులాబీ జెండా, తెలంగాణ పోరాట పటిమను మరోసారి చాటిచెప్పింది. నిప్పులు చెరిగే నినాదాల తో కార్యకర్తలు హోరెత్తించగా, భద్రాద్రి వీధులన్నీ గులాబీమయంగా మారాయి. రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ చూపిన తెగువను స్మరించుకుంటూ, నాయకులు కార్యకర్తలలో నూతనోత్సాహాన్ని నింపారు. ప్రతి అడుగులోనూ పోరాట వారసత్వాన్ని మోస్తున్న గులాబీ శ్రేణులు, తమ పట్టు ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు.

అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటామని నాయకులు పదునైన శపథం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలిచే ఏకైక శక్తి బిఆర్ఎస్ అని ఈ వేడుకలు నిరూపించాయి.

కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే, రాబోయే రాజకీయ పోరాటాలకు ఇక్కడే పునాది పడిందని అర్థమవుతోంది. నేటి ఈ సంబరాలు ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా, బిఆర్ఎస్ సత్తాను చాటిచెప్పాయి. ఉద్యమ కసి.. నాయకత్వం పట్ల నిబద్ధతతో భద్రాచలంలో బిఆర్ఎస్ శ్రేణులు సరికొత్త రికార్డు సృష్టించాయి

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భద్రాచలంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు :**

భద్రాచలం పట్టణంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయ పతాకాన్ని బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ ఆవిష్కరించారు. అమరవీరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో... ఉద్యమ నేత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మానే రామకృష్ణ ప్రసంగించారు.



తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ రాష్ట్ర ఆవిర్భావం నెరవేర్చిన కేసీఆర్ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం దక్కించుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చుడో, కెసిఆర్ సచ్చుడో అనే రీతిన ఆనాడు ఆయన చేసిన ఉద్యమ తీవ్రతను వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు కొట్లాడిన తీరు గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పాటానికి ప్రాణ త్యాగాలు చేసిన అమరుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, బంగారు తెలంగాణ సాధనకు అందరు నడుం బిగించాలని సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవించకుండా ఈ రాష్ట్ర ప్రగతిని విస్మరించి, కాంగ్రెస్ నేతల బాగు కోసం పనిచేస్తుందని విమర్శించారు. ఢిల్లీ పెద్దల ప్రసన్నం కోసం, ఇక్కడి సంపద అంతా దోచి రేవంత్ రెడ్డి కట్టల కట్టల రూపాయలు ఢిల్లీకి పంపటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. మళ్లీ కెసిఆర్ సారే రావాలని, ఆయనతోనే బంగారు తెలంగాణ సాధ్యమని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని... రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జ రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ... భద్రాచలంలో ఈసారి గులాబీ జెండా ఎగరటం ఖాయమని ఘంటాపదంగా చెప్పారు. అందుకోసం పార్టీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకోసం మరో ఉద్యమం చేయాల్సిందేనని పిలుపునిచ్చారు. ప్రధానంగా యువత బాధ్యత ఎంతో ఉందని తెలియజేశారు. మహిళలు కూడా చేయి చేయి కలిపి రేవంత్ రెడ్డిని గద్దె దింపి సాగనంపే వరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తిప్పన సిద్ధులు, మండల పార్టీ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ఆకోజు సునీల్ కుమార్, కొల్లం జయకు ప్రేమ్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, ఏడవ వార్డు సభ్యులు కావూరు గోపి, గోసుల శ్రీనివాస్, కావూరి సీతా మహాలక్ష్మి, పూజల లక్ష్మి, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి బీరబోయిన వెంకట నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు,

**భారస లో పలువురు చేరిక**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జి రావులపల్లి రాంప్రసాద్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు బిఆర్ఎస్ లో జాయిన్ అయ్యారు...

ఎండి ముంతాజ్ రఫీ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, గోసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 8 కుటుంబాలు, రేపాక రోహిత్ ఆధ్వర్యంలో పదిమంది యువకులు పార్టీలో చేరారు.. వీరందరికీ రావులపల్లి రాంప్రసాద్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు

# జిల్లా పరిషత్ చేగుంట ఉన్నత పాఠశాల విద్యార్థులను సన్మానించిన, మెదక్ ఇంచార్జ్ మంత్రి వివేక్,


**విద్యార్థులు భారత సంస్కృతిని మరవద్దు,**

**జూన్ 02 (సి కే న్యూస్) చేగుంట** : రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు మెదక్ కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభను కనబరిచిన పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దివ్య, భాను శ్రీ,అంకిత లను మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గనుల, కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమ సింగ్, అడిషనల్ కలెక్టర్ నగేష్, ఏ ఎం ఓ సుదర్శనమూర్తి, డీఎస్ఓ రాజిరెడ్డి, చల్లా లక్ష్మణ్, రేఖ తదితరులు పాల్గొన్నారు. చేగుంట ఎంఈఓ నీరజ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది.



# తెలంగాణ ఆవిర్భావ సందర్భంగా ఉత్తమ అధికారులకు ప్రత్యేక గుర్తింపు.

- “ఉత్తమ ఉద్యోగిగా కీర్తి సాధించిన ఎస్.కె ఫరీద్.”
- “ఎన్.పి.డి.సి.ఎల్. కార్పొరేట్ సంస్థలో ఫరీద్ కు ఉత్తమ ఉద్యోగిగా గౌరవనీయ సి.ఎం.డి చేతుల మీదుగా గౌరవ ప్రధానం”
- “రాత్రి పగలు అనే తేడా లేకుండా, చేసిన కృషికి ప్రతిఫలం అంటూ మండలంలో ప్రజలు ప్రశంసించారు.”



**“సీకే న్యూస్ వెంకటాపురం మండల ప్రతినిధి ముల్తాని.”**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (ఎన్.పి.డి.సి.ఎల్.) కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో భాగంగా, సంస్థ ఉద్యోగి ఫరీద్‌కు గౌరవనీయ సి.ఎం.డి చేతుల మీదుగా ‘ఉత్తమ అధికారిగా పట్టా ప్రదానం చేయడం జరిగింది. సంస్థలో ఆయన చేసిన విశేష కృషి, అంకితభావానికి గాను ఈ అవార్డు దక్కింది.

ఈ సందర్భంగా సి.ఎం.డి ఉన్నత అధికారి మాట్లాడుతూ, ఫరీద్ లాంటి అంకితభావం గల ఉద్యోగులే సంస్థకు గర్వకారణమని కొనియాడారు. ఆయన కృషి సంస్థ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల ఫరీద్ హర్షం వ్యక్తం చేశారు. మరియు అనునిత్యం మరింత ఉత్సాహంతో పనిచేస్తానని తెలిపారు. ఈ విజయం సహోద్యోగులందరికీ స్ఫూర్తినిస్తుందని, ఇలాంటి మరిన్ని విజయాలు ఫరీద్ అందుకోవాలని సంస్థ తరపున అభినందనలు తెలియజేస్తున్నాముతెలిపారు.

## ఎమ్మార్వో, ఎంపీడీవో, కార్యాలయలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం: జెండా ఆవిష్కరించిన

- తహసిల్దార్ బాలలక్ష్మి
- ఎంపీడీవో చెన్నారెడ్డి



**జూన్ 02 (సి కే న్యూస్) చేగుంట :**తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా, చేగుంట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం నాడు తహసిల్దార్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేగుంట తహసిల్దార్ బాలలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులందరూ జెండా వందనం సమర్పించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల పునాదులపై సిద్ధించిన స్వరాష్ట్రంలో ప్రజలందరికీ సేవ చేయడం గర్వకారణంగా ఉందన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండల ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత బలోపేతం పారదర్శకంగా, వేగవంతంగా అందిస్తానని ఆమె స్పష్టం చేశారు.

?ఈ వేడుకల్లో చేగుంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) చిన్నారెడ్డి, మండల విద్యాధికారి (ఎంఈఓ) నీరజలతో పాటు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ సంబరాలు జరిగాయి,

## పొద్దుటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామపంచాయతీ కార్యాలయం మరియు
గ్రామ రైతువేదికలో జాతీయ జెండాను
ఆవిష్కరణ చేసిన.ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య
ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీమతి రజియా ~~ తాహియా గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి వార్డ్ నెంబర్లు ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జూన్ 02 :**మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిషరించారు.అమరుల త్యాగాలను స్మరిస్తూ జై తెలంగాణ అంటూ నినదించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణను దేశంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టాలని నిధులు,నీళ్ళు నియామకాలు కోసం జరిగిన పోరాటం ఉద్యమాన్ని గుర్తుచేసుకుని అమరుల త్యాగాలు ఆశయాల సాధనకు కృషి చెయ్యాలని పలువురు అభిప్రాయ వ్యక్తంచేశారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు**

తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ కార్యాలయ సిబ్బంది, చింతకాని పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ వీరేందర్ తన సిబ్బందితో కలసి వేడుకల్లో పాల్గొన్నారు,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అల్తాఫ్, సూపర్వైజర్ కృష్ణారావు,నాగులవంచ గ్రామపంచాయతీ సర్పంచ్
నారగాని రాంబాయి,నేరడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దుసరి నేతాజీ, పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వత్సవాయి పద్మ, తిమ్మినేనిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొమ్ము ప్రభు,పంచాయతీ కార్యదర్శి శశికళ,గ్రామ పెద్దలు షేక్ మదార్, ఆళ్ళ శ్రీనివాస్ రావు,బద్రి కాశి ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలే, తెలంగాణ రాష్ట్ర, అవతరణ దినోత్సవం,

**చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళ్ రావు**



**జూన్ 02 (సి కే న్యూస్) చేగుంట :**అమరవీరుల, త్యాగాలే, తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి పునాధులని చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళ రావు అన్నారు. తెలంగాణా అవతరణ దినోత్సవ సందర్భంగా మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో చైర్మన్ తాడేం వెంగళ్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయ్యాయని, 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశపు 29వ రాష్ట్రంగా అవతరించిందని, ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిన ఈ రాష్ట్రం,నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, భాష, కళలను ప్రపంచానికి చాటిచెప్పే రాష్ట్రంగా ఎదుగుతోందని, వ్యవసాయం, విద్య, పరిశ్రమలు, ఐటీ, మౌలిక వసతుల రంగాల్లో మరింత పురోగతి సాధిస్తుందని అన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సింలు, అన్నం ఆంజనేయులు, కాషాబోయిన శ్రీనివాస్, బల్ రెడ్డి, పక్కిర్ నాయక్, మొహమ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఈవో కార్యాలయాల టెండర్లలో రాజకీయ జోక్యం.!

- “పథకం కేంద్రానిదే” సమస్య రాష్ట్రంలో..”
- “జిల్లాకే పరిమితమైన జిల్లా ఉన్నతాధికారి.”
- “మండలాల్లో టెండర్ల పట్టికను గాలికొదిలేసిన సంబంధిత శాఖ.!”
- “జి.పి ప్రజా ప్రతినిధులు హోదాను మరిచి, పార్టీ అడుగుజాడల్లో చేసే పయనం సరికాదు.”
- “ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ అభివృద్ధి పనులలో కట్టడాలపై అవగాహన లేని కాంట్రాక్టర్ల చొరవ అరికట్టాలి.!”
- “నాణ్యత లోపిస్తే” ప్రాణనష్టమే జిల్లా ఉన్నత అధికారి దృష్టి సారించాలని డిమాండ్.”
- “పూర్వ అనుభవంతో పనిలేదు పార్టీ నేత అయితే చాలు టెండర్ మీకే.?”




**“ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్.”**ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రభుత్వం నూతనంగా నిర్మించ తలపెట్టిన ఈవో కార్యాలయాల నిర్మాణ టెండర్ల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది...కనీసం నిర్మాణ రంగంపై ఎలాంటి అవగాహన, పూర్వ అనుభవం లేని వ్యక్తుల చేతుల్లోకి ఈ టెండర్లు వెళ్తుండడంపై స్థానికంగా పలు అనుమానాలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి... సివిల్ పనుల అనుభవంతో పనిలేకుండా కేవలం ‘పార్టీ మనిషి’ అయితే చాలు అన్నట్లుగా టెండర్లను కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేయడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది...

**తెరవెనుక మండల వాటాలు -- రాత్రి వేళల్లో రహస్య భేటీలు:**

మండల పరిధిలోని పంచాయతీ శాఖలలో కొందరు ప్రజాప్రతినిధులు ప్రైవేట్ వ్యక్తులను ప్రోత్సహిస్తూ, వారి చొరవతోనే పనులను నడిపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి... పార్టీ అండ చూసుకుని మండల స్థాయిలో టెండర్ల వాటాల కోసం కొందరు నేతలు తెరవెనుక చదరంగం ఆడిస్తున్నారు... ఈ క్రమంలోనే కాంట్రాక్టర్లతో మండల స్థాయి అధికారులు రాత్రి వేళల్లో రహస్యంగా భేటీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.. ఈ రాత్రి వేళల ‘స్నేహం’ మరియు లాలూచీ కారణంగానే, ఉదయం పూట అధికారులు నిర్మాణ సైట్ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని, పర్యవేక్షణను పూర్తిగా గాలికొదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు...

పార్టీ పేరుతో ఆర్థికంగా లబ్ధి పొందే నాయకులు అత్యాశకు పాల్పడే ప్రయత్నం చేస్తున్నందునే పార్టీ పరువు బజారున పడుతుందని సీనియర్ నాయకులు ఆరోపిస్తున్నారు..నాణ్యత లోపిస్తే ప్రాణాలకే ముప్పు: సొంత పార్టీకి చెందిన కొందరు స్థానిక నాయకులు చేస్తున్న ఇలాంటి బహిరంగ అవినీతి అక్రమాలు, టెండర్ల దందాలు చివరకు సదరు అధికార పార్టీ పరువును బట్టబయలు చేస్తున్నాయి. ప్రజాధనంతో నిర్మించే ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణను కొందరు అధికారులు తమ స్వార్థ ప్రయోజనాలు, స్నేహాల కోసం తాకట్టు పెట్టడంపై ప్రజలు మండిపడుతున్నారు...అవగాహన లేని కాంట్రాక్టర్ల వల్ల భవన నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే, భవిష్యత్తులో అవి కూలిపోయి పెద్ద ఎత్తున ప్రాణనష్టానికి దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు...

**జిల్లా ఉన్నతాధికారుల జోక్యం అత్యవసరం**

కింది స్థాయి యంత్రాంగం పూర్తిగా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి, లాలూచీ పడినందున.. ఈవో కార్యాలయ నిర్మాణ పనులపై జిల్లా ఉన్నతాధికారులు (కలెక్టర్/సంబంధిత శాఖాధిపతులు) తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. టెండర్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన వారికే పనులు అప్పగించేలా చూడాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు...

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 02,**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా భద్రాచలం డివిజనల్ కరెంట్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. రక్తదానం ప్రాణాలను కాపాడే గొప్ప సేవ అని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పీఆర్ఓ ఇర్ప రాజు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ పూనెం కృష్ణ, పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గో టు విలేజ్ మందకృష్ణ మాదిగఆదేశానుసారం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఖమ్మం జిల్లా, చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో...
గో టు విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ మాట్లాడుతూ..
జాతి బిడ్డలంతా భవిష్యత్తులో గొప్ప చదువులు చదువుకొని జాతిని ముందుకు నడిపించాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని, జాతిని సంఘటితం చేయడానికి మీరు ముందుకు రావాలని, రిజర్వేషన్లను మంచిగా ఉపయోగించుకోవాలని, రాజకీయ చైతన్యం పెంపొందించుకోవాలని, తల్లిదండ్రుల కష్టాలను గమనించి మంచి నడవడికతో నడుచుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ, ఎమ్మెస్ పి మండల ఉపాధ్యక్షుడు కొమ్ము జాన్ రాజ్, గ్రామ అధ్యక్షుడు బచ్చులపుడి ఉపేందర్ మరియు
పెద్దలు, విద్యార్థులు తుంగ రాంబాబు, మురళీకృష్ణ, ఏసోబు, కొమ్ము పవన్, త్రివేంధర్, తుంగ అభిషేక్, కొమ్ము శ్రీరామ్, బచ్చలకూరి ప్రవీణ్, తుంగ సన్ని, బచ్చులకూర సాత్విక్, బచ్చల కూర రిత్విక్, తుంగ సుచేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెవాడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ.

**పదవి విరమణ అంగడీ కృష్ణను సన్మానించిన గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరుపుకున్న రేపల్లెవాడ గ్రామ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ మడిపల్లి అంబికా రాంప్రసాద్, భారత సైన్యంలో పనిచేసే పదవి విరమణ పొందిన అంగడి కృష్ణ ని ఘనంగా సన్మానించిన రేపల్లెవాడ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంధం చిన్నకృష్ణ,గ్రామ సెక్రటరీ రామారావు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## బస్వాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవం

- పంచాయతీ కార్మికులకు డ్రెస్ కోటు అందజేసిన గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహారావు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఈ సందర్భంగా బొప్పారం గ్రామ పంచాయతీ కార్మికులకు డ్రెస్ కోటు అందజేసిన బస్వాపురం సర్పంచ్ ఆవుల నరసింహారావు ఉపసర్పంచ్ చంద్రకాని నరసింహారావు , గ్రామ సెక్రెటరీ రామకృష్ణ . ఈకార్యక్రంలో గ్రామ పెద్దలు రసాల మోహనరావు మార్గశీ శ్రీను దొంతకాని తిరుమలి సోమసత్యనారాయణ వార్డ్ మెంబెర్స్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ...

## కేసీఆర్ ఒక్కడిగా పిడికిలి బిగించి కోట్లాడి మందిని ఏకం చేసి సాధించినదే తెలంగాణ..



**సి కె న్యూస్ ప్రతినిది:**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం నందు జాతీయ జెండాను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆవిష్కరించారు.
బీఆర్ఎస్ పతాకాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు.
అనంతరం జరిగిన సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమానికి కేసీఆర్ పిడికిలి బిగించి గులాబీ జెండా ఎత్తారని సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చేందుకు కేసీఆర్ తో కలిసి నడిచామని అన్నారు.
తెలంగాణ ఆకాంక్షను సాకారం చేసేందుకు పదవులకు అనేకసార్లు కేసీఆర్ త్యాగం చేశారని సబ్బండ వర్గాలు కేసీఆర్ తో కలిసి నడిచి పోరాటంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది అని గుర్తుచేశారు.
ఆనాటి సమైక్య పాలకులు వల్ల తెలంగాణ అణిచివేతకు గురైందని ఖమ్మంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి లేదనే అపోహతో ఆనాడు కేసీఆర్ ను అరెస్ట్ చేసి ఖమ్మం తరలించారని ఆరోపించారు.
ఖమ్మం జిల్లా జైలులో ప్రభుత్వ ఆసుపత్రిలో కేసీఆర్ ఉన్నప్పుడు ఆయనతో కలిసి ఉద్యమాన్ని ఖమ్మం జిల్లాలో నడిపింది ఒక్కటి రెండు పార్టీలు మాత్రమే అని పువ్వాడ అన్నారు. 2009లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమానికి భయపడి తెలంగాణ ప్రకటన చేసి మళ్లీ కుట్రలు పన్నారని తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా రైఫిల్ పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డి ఇవాళ అమరవీరులకు నివాళులు అర్పించడం గమనార్హం అన్నారు.
ఇవాళ కాంగ్రెస్ పార్టీలో ఉన్న తెలంగాణ వ్యతిరేక శక్తులు ఆనాడు తెలంగాణను అణచివేయాలని కుట్రలు చేశారని కేసీఆర్ పాలనలో ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని తెలిపారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంగ్రెస్ నమ్మకద్రోహాన్ని ప్రజలకు వివరించినా కాంగ్రెస్ హామీలకు ప్రజలు ఆకర్షితులయ్యారని అధికారంలోకి వచ్చాకా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలు, గ్యారంటీలను నెరవేర్చకుండా మోసం చేసిందని
కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రస్తుతం నడుపుతుంది అసలు కాంగ్రెస్ నాయకులు కాదని విమర్శించారు.
నాలుగు పార్టీలు మారిన రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలంగాణ వస్తే 11 రోజులు పస్తులు ఉన్న పవన్ కళ్యాణ్ వచ్చి నవ నిర్మాణం చేస్తాననడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు.
రెండు కళ్ల సిద్ధాంతంతో చంద్రబాబు నాయుడు ఆనాడు తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేశారని సీఎం రేవంత్ రెడ్డికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదంటే రేవంత్ గొప్పతనం అర్థం అవుతుందన్నారు.
ఆనాడు మహారాష్ట్ర సీఎంతో చర్చించిన తెలంగాణ కోసం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారని కాంగ్రెస్ కుక్కమూతి పిందెలు కాళేశ్వరం ప్రాజెక్టు పై విషప్రచారం చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు.
కేసీఆర్ బీఆర్ఎస్ హయాంలో జరిగినంత ఖమ్మం జిల్లా అభివృద్ధి ఎప్పుడు ఎవరూ చేయలేదని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వం శ్రీరామరక్ష అని ఇది జెన్ జీ కాలం అని యువతకు పార్టీలో ప్రాధాన్యత కల్పిస్తాం నాయకత్వం ఇస్తాం యువత కోసం నేను సైతం పక్కకి జరిగేందుకు సిద్ధంగా ఉన్నానని పువ్వాడ అన్నారు.
కేసీఆర్ హయాంలో మహిళలకూ 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు అసెంబ్లీలో తీర్మానం చేశారని మహిళలకు జాతీయ పార్టీలు అన్యాయం చేశాయని రాబోయే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో యువతకు, ఉద్యమకారులకు అవకాశం ఇస్తామని ఖమ్మం కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధీమా వ్యక్తంచేశారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రైతులు, యువత, నిరుద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కాపాడుకుంటూ బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉధృతం చేసి పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ పార్టీ నిర్మాణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,మాజీ నగర,మండల అధ్యక్షులు పగడాల నాగరాజు,వీరు నాయక్, మాజీ చైర్మన్లు కూరాకుల నాగభూషణం,గుండాల(=జీజ) కృష్ణ,ఖమర్,బచ్చు విజయ్ కుమార్,నాయకులు గిరిబాబు మనీషా లక్ష్మి,ఉద్యమ నాయకులు ఉప్పల వెంకట రమణ,బొమ్మేర రామ్మూర్తి, తిరుమల్ రావు,తాజుద్దీన్ మాజీ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ,మక్బుల్,
శీలంశెట్టి వీరభద్రం,నాగండ్ల కోటేశ్వరరావు,కూరాకుల వలరాజు,పసుమర్తి రామ్మోహన్,
బుర్రి వెంకట్ కుమార్,బత్తుల మురళి,మాటేటి నాగేశ్వరరావు, పల్లా రోజ్ లీనా,బిక్కసాని ప్రశాంతి జస్వంత్,పగడాల శ్రీవిద్య,మహిళా నాయకురాలు కొల్లు పద్మ,షకీనా,ధనలక్ష్మి లీగల్ సెల్ నాయకులు సుగుణ రావు,కొత్త వెంకటేశ్వరరావు, సిరిపురపు సుదర్శన్,వెంకట అప్పారావు,రామారావు,ప్రదీప్, సద్దాం షేక్, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపి మృతి పట్ల ఘన నివాళులు అర్పించిన పగడాల నాగరాజు



**సి కె న్యూస్ ప్రతినిది:**ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపి గారు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం పట్ల ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఆయన గోపి గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిజం రంగంలో గోపి గారు అందించిన సేవలు చిరస్మరణీయమని, వారి మరణం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు.
అనంతరం భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగళ్ళ భద్రయ్య, చిన్నబోయిన సైదులు, అప్పని శంకరరావు, గంగుల పుల్లయ్య, వడ్లమూడి వెంకటి, పరుశురాం తదితరులు పాల్గొని గోపి గారికి ఘన నివాళులు అర్పించారు.

## అంగరంగ వైభవంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి

**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం స్వప్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ సారథ్యంలో రాష్ట్ర ఏర్పాటు జరిగిందని తెలంగాణ రాష్ట్రమే ఏర్పాటు కాకపోతే ఇప్పుడున్న చాతకాన్ని కాంగ్రెస్ దద్దమ్మలు ముఖ్యమంత్రి మంత్రులుఅయ్యే వాళ్ళ అని ప్రశ్నించారు ప్రజా ప్రభుత్వమని ప్రజలకు అనేక రకాలైన హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేని స్థితిలో ప్రభుత్వము ఉన్నదని కేసీఆర్ సారథ్యంలో బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని ఇప్పుడు మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని పరిస్థితుల్లో ఉండి కాలం గడుపుతున్నారని అన్నారు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యక్రమాల్లో అందరూ చుకుగా పాల్గొని పార్టీ బలోపేతం కొరకు పనిచేయాలని రానున్న రోజుల్లో మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ సారాధ్యంలో పార్టీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరం రెడ్డి శశీబిరెడ్డి సీనియర్ నాయకులు కిత రామారావు గుత్తికొండ వెంకటరమణారెడ్డి అధికార ప్రతినిధి రామ్ సైదులు మామిడి వెంకటేశ్వర్లు మలిదశ ఉద్యమకారులు పెండెంధనయ్య ప్రధాని సైదులు కాసాని లింగయ్య లల్లి తదితరులు పాల్గొన్నారు

## అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత : సర్పంచ్ స్రవంతి సతీష్, దివంగత వార్డు మెంబర్‌కు మౌనం,

**జూన్ 02 (సీ కే న్యూస్) చేగుంట** మెదక్ జిల్లా, చేగుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన స్వరాష్ట్ర ప్రజలందరికీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన బతుకమ్మ, బోనాలు వంటి పండుగలను మనం ఘనంగా జరుపుకుంటున్నామని, భవిష్యత్తులో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. సమైక్యాంధ్రా పాలనలో కరెంట్, సాగునీరు లేక అల్లాడిన తెలంగాణ, కేసీఆర్ ఉద్యమ పోరాటంతో మరియు రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ చొరవతో నేడు 24 గంటల విద్యుత్, పుష్కలమైన నీటితో ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం అప్పుల ముప్పు నుండి తప్పించుకుని, నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ లాభదాయకమైన తెలంగాణగా రూపాంతరం చెందాలని ఆయన ఆకాంక్షించారు.
ఈ వేడుకల మధ్యలోనే, ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన రెండవ వార్డు మెంబర్ సాయిబాబాకు చేగుంట పాలకవర్గం, సిబ్బంది కలిసి రెండు నిమిషాల పాటు నిశ్శబ్దంగా మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు.




ఎందరో పోరాట వీరుల త్యాగాలను స్మరిస్తూ సాగిన ఈ ఉత్సవ మరియు శ్రద్ధాంజలి కార్యక్రమంలో చేగుంట పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, సిబ్బంది లింగం, సత్యనారాయణ, సాదుల్లా, శ్రీనివాస్, వివిధ వార్డుల సభ్యులు పాల్గొన్నారు.

## భద్రాచలం కోర్టు ఆవరణలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 02,**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మరియు అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 8:30 గంటలకు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర సాధనలోని త్యాగాలు, చైతన్యాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శివనాయక్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. న్యాయవ్యవస్థలో పారదర్శకత, మానవీయ విలువలతో కూడిన సేవలు సమాజానికి బలమైన అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి పాల్గొన్నారు.
సీనియర్ న్యాయవాది గోడపర్తి నాగరాజు ప్రసంగిస్తూ న్యాయవాద వృత్తిలో నైతికత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ అత్యంత ముఖ్యమని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సామాన్య ప్రజలకు చేరవేస్తూ, న్యాయం కోసం నిరంతరం కృషి చేయడం న్యాయవాదుల ప్రధాన బాధ్యత అని అన్నారు
ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి, చట్టం పట్ల గౌరవం, సమాజ హితం అనే లక్ష్యాలతో నిర్వహించిన ఈ వేడుకలు ప్రజాసేవ పట్ల మరింత నిబద్ధతతో ముందుకు సాగాలనే సంకల్పంతో ముగిశాయి.

## లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి జటాయు నూతన కమిటీ ఎంపిక



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 02,**లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి జటాయు 2026--2027 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. క్లబ్ ప్రెసిడెంట్‌గా బానోతు మంగలాల్, సెక్రటరీగా కోపనాతి శాంతారావు, ట్రెజరర్‌గా భాష్యం రమణలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను లయన్స్ డాక్టర్ ఎల్.ఎం.వి. సూర్య నారాయణ, నక్క వెంకన్న, రాము, జై రాజు మరియు ఇతర లయన్స్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.
నూతన కమిటీ ఆధ్వర్యంలో క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి సమాజ సేవలో ముందుండాలని సభ్యులు ఆకాంక్షించారు.
లయన్స్ క్లబ్ సభ్యులు, పదాధికారులు మరియు సేవా కార్యక్రమాల్లో పాల్గొనే ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ నెల 21వ తేదీ ఆదివారం జరగనుంది.ద

## తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాల్గొన్న....

**సీకే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా కెమెరామెన్ బోయ కిష్టన్న.**
గట్టు మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్. స్థానిక సర్పంచే జె.వీరేష్ స్వామి చాగదోన గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో గట్టు మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్ స్థానిక సర్పంచ్ జె. వీరేశ్ స్వామి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర సర్పంచ్ జె. వీరేశ్ స్వామి. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త



ప్రొఫెసర్ జయశంకర్ మరియు తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయి. ఆ ఆకాంక్షల ఫలితంగానే ఏర్పడిన తెలంగాణ నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం వంటి రంగాల్లో రాష్ట్రం విశేష పురోగతి సాధిస్తోంది"అని అన్నారు.
అలాగే రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జె వీరేష్ స్వామి ఉప సర్పంచ్ రంగన్న పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు వార్డు సభ్యులు తిరుమల గౌడ్ మునిస్వామి శివప్ప గురన్న ప్రవీణ్ మాజీ సర్పంచ్ శంకరన్న లక్ష్మీకాంత్ మొండి భాస్కర్ ఎస్ భాస్కర్ సురేందర్ ఎస్ సులేమాన్ వీరేష్ తిమ్మప్ప పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి అయ్య స్వామి అధికారులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.
జై తెలంగాణ!

# తెలంగాణకు బలిదేవతలు వాళ్లే..

- తెలంగాణను ఇచ్చింది.. అభివృద్ధి చేస్తోంది బీజేపీయే!లి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజాద్రోహ పాలనపై మండిపాటులి
- ఖమ్మం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం:**తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చింది, ఇచ్చింది, ఇప్పుడు ప్రగతి పథంలో నడిపిస్తోంది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమేనని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజలకు, ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు బీజేపీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

### తెలంగాణకు బలిదేవతలు వాళ్లే..

దేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినా.. తెలంగాణకు నిజమైన స్వేచ్ఛ మాత్రం 2014 జూన్ 2వ తేదీనే లభించిందని కోటేశ్వరరావు అన్నారు. తెలంగాణ సాధనలో ఎందరో తామే తెచ్చామని ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ 1947 నుండి 2014 వరకు తెలంగాణ కోసం నిరంతరం కొట్లాడింది, పార్లమెంట్‌లో మద్దతునిచ్చి రాష్ట్రాన్ని ఇచ్చింది బీజేపీయేనని సగర్వంగా ప్రకటించారు. ఒకప్పుడు రజాకార్ల అరాచకాల్లో తెలంగాణ నలుగుతున్నా అప్పటి ప్రధాని నెహ్రూ పట్టించుకోలేదని, ఆయనే తెలంగాణకు మొదటి బలిదేవుడని విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ద్వారానే సెప్టెంబర్ 17న తెలంగాణకు విమోచనం కలిగిందన్నారు. ఆ తర్వాత కూడా నెహ్రూ బలవంతంగా తెలంగాణను ఆంధ్రాలో కలిపారని, ఇక 1969 తొలిదశ ఉద్యమంలో 369 మంది యువకులను కాంగ్రెస్ తూటాలకు బలితీసుకున్న ఇందిరాగాంధీ రెండో బలిదేవత అని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. 2004లో యూపీఏ అధికారంలోకి వచ్చినా పదేళ్ల పాటు తెలంగాణ ఇవ్వకుండా వెయ్యి మందికి పైగా యువతను బలితీసుకున్న మరో బలిదేవత సోనియా గాంధీ అని ఆయన ఆరోపించారు.

లి'ఒక్క ఓటు – రెండు రాష్ట్రాలు'కు కట్టుబడి..లి

బీజేపీ ఎన్నడూ తెలంగాణ విషయంలో వెనకడుగు వేయలేదని, 1997 కాకినాడ తీర్మానంలో ప్రకటించిన 'ఒక్క ఓటు – రెండు రాష్ట్రాలు' విధానానికి కట్టుబడి ఉందన్నారు. వాజ్‌పేయి హయాంలో ఉత్తరాఖండ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ అనే మూడు చిన్న రాష్ట్రాలను ఏ గొడవా లేకుండా ఏర్పాటు చేసి పరిపాలనా దక్షతను నిరూపించారని గుర్తుచేశారు. మలిదశ ఉద్యమంలో జేఏసీ ఆధ్వర్యంలో బండారు దత్తాత్రేయ, ఇంద్రసేనారెడ్డి, విద్యాసాగర్ రావు, ఆలె నరేంద్ర, కిషన్ రెడ్డి నిస్వార్థంగా పోరాడారని, కిషన్ రెడ్డి 80 నియోజకవర్గాల్లో 3000 కిలోమీటర్ల మేర చేసిన 'తెలంగాణ పోరు యాత్ర' చారిత్రాత్మకమైనదని కొనియాడారు. పార్లమెంట్‌లో తెలంగాణ చిన్నమ్మ స్వర్గీయ సుష్మా స్వరాజ్ లేడీ సింగంలా గర్జించి కాంగ్రెస్‌ను నిలదీయడం వల్లే రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు సాధ్యమైందని స్పష్టం చేశారు.

### ఆ రెండు పార్టీలదీ ప్రజాద్రోహ పాలన..

ఇంతమంది త్యాగాలతో సిద్ధించిన తెలంగాణలో కొన్ని కుటుంబాలు మాత్రం లక్షల కోట్ల ఆస్తులు సంపాదించుకుని ఫామ్‌హౌస్‌లలో ఎంజాయ్ చేస్తున్నాయని, ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు మాత్రం రోడ్డున పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన 12 ఏళ్ల పాలనలో రూ. 24 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి, రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేసిన బీఆర్ఎస్.. ఉద్యమకారుల సంక్షేమం కోసం కనీసం రూ. 500 కోట్లు కూడా ఖర్చు చేయలేదని మండిపడ్డారు. ఇక ప్రస్తుత రేవంత్ రెడ్డి సర్కార్ ఒక 'వీక్లీ వేజ్ గవర్నమెంట్' లా మారిందని, ప్రతి వారం ఢిల్లీకి మూటలు పంపితే తప్ప ముఖ్యమంత్రి పదవి రిన్యూ కాదనే దుస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంటు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎక్సెస్ కరెంట్ ఇవ్వడం వల్లే సాధ్యమవుతోందని, డిస్కమ్‌లను లక్ష కోట్ల అప్పుల్లో ముంచింది ఇక్కడి పాలకులేనని విమర్శించారు.



### మోదీ చలవతోనే తెలంగాణ అభివృద్ధి..

నేడు దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ రెండో స్థానంలో ఉండటానికి, ఇక్కడ అత్యధికంగా ధాన్యం పండటానికి ప్రధాని నరేంద్ర మోదీ చలవే కారణమని వాసుదేవరావు గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కొనుగోలు చేసిన 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో, 70 శాతం (60 లక్షల మెట్రిక్ టన్నులు) తెలంగాణ నుంచే మోదీ ప్రభుత్వం కొనుగోలు చేసిందని గణాంకాలతో సహా వివరించారు. రైతులకు న్యాయం చేయడం చేతకాకుంటే కాంగ్రెస్ మంత్రులు రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి గింజనూ కొని రైతును ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. రాబోయే 2029 జూన్ 2వ తేదీన తెలంగాణలో అధికారికంగా కాషాయ జెండా నీడలోనే ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకుంటామని, ఆనాడు ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు అత్యున్నత గౌరవం కల్పిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, చిలుకూరి రమేష్, భూక్య శ్యాంసుందర్ నాయక్, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, వీరవల్లి రాజేష్, నకరికంటి వీరభద్రం, నక్క రవి గౌడ్, మంద సరస్వతి, మేకల నాగేందర్, కొనతం లక్ష్మీనారాయణ, శ్రీ రామనేనిమణి, ఆర్ఎస్ యాదవ్, కందుల శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల సభను మేము అడ్డుకోవడం లేదు.......

- లంబాడీ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూగులోతు భీమా నాయక్ వెల్లడి.....
- కానీ లంబాడీ జాతిని కించపరిస్తే మాత్రం సహించేది లేదు.....!
- రాష్ట్రంలోనే 3 వ స్థానంలో కలిగి ఉన్న సింగిల్ లార్జెస్ట్ కుల జనాభా లంబాడీలది అలాంటిది లంబాడీలతో పెట్టుకోవాలని చూస్తే రణరంగం అవుతుంది.....



**సి కె న్యూస్ ప్రతినిది:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో ఆదివాసీ సోదరులు నిర్వహించుకోబోయే సభను లంబాడీలు అడ్డుకుంటున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని పోలీస్ యంత్రాంగానికి మరియు ప్రజలకు తెలియజేస్తున్నాం అని భీమా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు

ఆదివాసీ సోదరులు రాజ్యాంగబద్ధంగా దేశంలో ఎక్కడైనా సభలు నిర్వహించుకోవచ్చు మేము దానికి వ్యతిరేకం కాదు.

గిరిజన హక్కుల సాధన కోసం, చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై చేసే పోరాటంలో మేము కూడా మీతో కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నాం. కానీ, సభల వేదికగా లంబాడీ జాతిని తక్కువ చేసి మాట్లాడినా, కించపరిచినా సహించేది లేదు. అలాంటి చర్యలకు పాల్పడితే ఎక్కడ ఉన్నా వదిలిపెట్టేది లేదు అని భీమా నాయక్ స్పష్టం చేశారు

తరతరాలుగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటున్న ఆదివాసీ, లంబాడీ సోదరుల మధ్య లేనిపోని ఘర్షణలు సృష్టించి పబ్బం గడుపుకోవాలని చూసే శక్తుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. శాంతియుత వాతావరణంలో హక్కుల పోరాటం సాగాలని కోరుకుంటున్నాం.....

# ప్రధాని మోడీ 12 ఏళ్ల సువర్ణ పాలనను గడపగడపకూ చేర్చాలి

- బూత్ స్థాయి నుంచే కమలదళం కదం తొక్కాలి
- మహాజన సంపర్కంతోనే పార్టీ బలోపేతం
- బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు



**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం:**భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గత 12 సంవత్సరాలుగా దేశంలో అమలు చేస్తున్న అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, సాధించిన చారిత్రాత్మక విజయాలను ప్రతి గడపకూ తీసుకెళ్లి ప్రజలకు సవివరంగా తెలియజేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి శ్రీ దేవకి వాసుదేవరావు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో దేవకి వాసుదేవరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాయకులు కేవలం వేదికలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించి, ప్రజలతో మమేకం కావాలని కోరారు. రాబోయే రాజకీయ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బూత్ స్థాయిలో పార్టీని అజేయ శక్తిగా తీర్చిదిద్దాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలనా వైభవాన్ని దేవకి వాసుదేవరావు కూలంకషంగా వివరించారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం, కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలతో దేశ సమగ్రతను మోడీ ప్రభుత్వం కాపాడిన తీరును ప్రజలకు గర్వంగా వివరించాలన్నారు. పేద ప్రజల కష్టాలను తీర్చిన ఉజ్వల యోజన, జన్ ధన్ ఖాతాలు, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ఆర్థిక సాయం, పీఎం ఆవాస్ యోజన లాంటి పథకాల విశిష్టతను వివరించారు. వీటితో పాటుగా దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం, వందే భారత్ రైళ్లు, మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశీయ ఉత్పత్తి పెంపు వంటి మౌలిక సదుపాయాల విప్లవాన్ని సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని ఆయన ఉద్బోధించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరిని కార్యకర్తలు నేరుగా కలుసుకుని, వారిలో పార్టీ పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని వాసుదేవరావు సూచించారు. పార్టీని క్షేత్ర స్థాయిలో పటిష్టం చేయడానికి ప్రతి పోలింగ్ బూత్‌కు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించే క్రియాశీలక కమిటీలు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితాలోని ప్రతి పేజీకి ఒక బాధ్యుడిని నియమించి, ఆ ఓటర్లతో నిరంతరం సంబంధాలు నెరపడంతో పాటు, యువతను, కొత్త ఓటర్లను పార్టీ వైపు ఆకర్షించేలా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని మోడీ ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికీ, ప్రతి మొబైల్ స్క్రీన్ పైకి చేర్చాలని కోరారు.

పదవులు ఆశించకుండా, దేశ నిర్మాణమే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ అని, క్షేత్ర స్థాయి కార్యకర్తల అంకితభావమే పార్టీకి శ్రీరామరక్ష అని ఆయన ఉద్ఘాటించారు. పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అత్యున్నత క్రమశిక్షణతో, సమన్వయంతో పని చేసి రాబోయే ఎన్నికల రణరంగానికి ఇప్పటి నుంచే సమరశంఖం పూరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు చిలుకూరు రమేష్, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ నాయక్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షులు వేరేల్లి రాజేష్, నకరికంటి వీరభద్రం, వీరంరాజు తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరించిన వనమా రాఘవ




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 02,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాత పాల్వంచ లో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేంద్రవు పాత పాల్వంచలో జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సుజాతనగర్ వేపలగడ్డలో బిఆర్ఎస్ పార్టీ నూతన దిమ్మ కార్యక్రమంలో పాల్గొని నూతన దిమ్మ ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన వనమా రాఘవేంద్రరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలి దశ ఉద్యమానికి కెసిఆర్ పెడికెళ్లి బిగించి గులాబీ జెండా ఎత్తారని సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ మార్చేందుకు కెసిఆర్ తో కలిసి అందరం నడుస్తున్నామని తెలంగాణ ఆకాంక్షను సాకారం చేసేందుకు అనేక పదవులు కేసీఆర్ త్యాగం చేశారని సంపాంద వర్గాలు కేసీఆర్ తో కలిసి నడిచి పోరాటంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసిందని గుర్తు చేశారు ఈ సందర్భంగా భద్రాచలం సబ్ జైల్లో ఆరు రోజులు తెలంగాణ ఉద్యమంలో నేను కూడా పాలుపంచుకున్నానని ఈ సందర్భంగా పాత మధుర జ్ఞాపకాలను గుర్తు చేసినారు. ఆనాడు వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచశారని కాంగ్రెస్ ప్రభుత్వ ఎమ్మెల్యేగా ఉంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడం జరిగిందని తెలంగాణ రావడంలో నేను జైలుకుపోవడం చాలా సంతోషమని వారు అన్నారు. వనమా వెంకటేశ్వరరావు నివాసం నుండి భారీ వాహనాలతో నవభారత్ లో జెండా ఆవిష్కరించి అనంతరం కొత్తగూడెం మీదుగా సుజాతనగర్ మండలం వేపలగడ్డలో బిఆర్ఎస్ పార్టీ జెండా ప్రారంభించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు సర్పంచులు ఉపసర్పంచ్ వనమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చింతకాని మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ" నినాదాలతో వేడుకలు నిర్వహించారు.వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని, అమరుల త్యాగాలను గుర్తు చేసుకుని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిధులు, నీళ్లు, నియామకాల సాధనే లక్ష్యంగా సాగిన ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు

చింతకాని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. చింతకాని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వీరేందర్ తన సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అల్తాఫ్, సూపర్వైజర్ కృష్ణారావు పాల్గొన్నారు.నాగులవంచ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నారగాని రాంబాయి, నేరడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దుసరి నేతాజీ, పందిళ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వత్సవాయి పద్మ, తిమ్మినేనిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొమ్ము ప్రభు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి శశికళ, గ్రామ పెద్దలు షేక్ మదార్, ఆళ్ల శ్రీనివాసరావు, ఆశా కార్యకర్త బద్రి కాశి, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచ కరపత్రాలు ఓపెనింగ్ చేసిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-2027 విద్యాసంవత్సరము సంబంధించిన కొత్త అడ్మిషన్లు కరపత్రాలు గ్రామపంచాయతీ కార్యాలయంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ....తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లో ఒత్తిడి లేని విద్యను ఉచితంగా అందించుటకు. ఎంపీసీ, బైపీసీ, సి ఈ సి, హెచ్ఈ సి, ఏల్ ఎం ఒడి టీ, ఏ సి పి ఒఎం మొదలకు ఈ కోర్సులు ఉన్నవి. నాగులవంచ జూనియర్ కళాశాల విద్యార్థులు భవిష్యత్తును వారి కలలను సాకారం చేయటమే లక్ష్యముగా భావించి పనిచేస్తున్న ప్రిన్సిపల్ శ్రీ పి.నవీన్ బాబు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను గత సంవత్సరం మా గ్రామంలో చదివిన విద్యార్థులు గంగోత్రి, నాగవేణి, నందిని, నివేదిత కాలేజీలో చదివి అత్యధిక మార్కులు సాధించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సంవత్సరం టెన్త్ క్లాస్ విద్యార్థులు నాగులవంచ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ లో చేరి తిర్లాపురం గ్రామనికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మరియు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ నవీన్ బాబు, వరప్రసాద్ హయూబ్, కృష్ణారావు,విజయకుమార్,వెంకటరెడ్డి,శ్రీనివాసరావు, రాంబాబు, నాగేశ్వరావు,మల్లయ్య,వీరాంజనేయులు, గ్రామస్తులు, యువతీ యువకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## .. వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ లు కిలారు మనోహర్ బాబు,వలమాల రామారావు,నన్నక కోటయ్య, సకినాల అంజయ్య, ఇలారపు బాబు సంఘ కార్యదర్శి మారగాని శ్రీనివాస్, సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ మన సహకార సంఘం ద్వారా ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర ప్రకారం రైతుల నుండి అత్యధిక స్థాయిలో మొక్కజొన్న పంట కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో మాత్రమే మద్దతు ధరకు మొక్కజొన్న పంట కొనుగోలు చేసి రైతులకు ఎంతో మేలు చేయడం జరిగిందని తెలిపారు, ఇంకొక నాలుగు, ఐదు రోజుల లో రైతుల నుంచి మొత్తం మొక్కజొన్న పంట కొనుగోలు చేయడం పూర్తి అవుతుందని,.. ఇంత పెద్ద ఎత్తున పంట కొనుగోలు చేయుటకు సహకరించిన రైతు సోదరులకు సొసైటీ పాలకవర్గం,కార్యదర్శి, సిబ్బంది తరుపున కృతజ్ఞతలు తెలిపారు..

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**పెబ్బేరు జూన్02 (సి కే న్యూస్)**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెబ్బేరు మండలంలో మరియు మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి, తెలంగాణ తల్లి,జాతీయ నాయకుల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, జెండాను ఎగురవేశారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కోదండరామిరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేష్ గౌడ్,మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి మరియు ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు జెండాను ఎగురవేశారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఆరు దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి చిరునామాగా మారిందని తెలిపారు.కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు,నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నూతన జిల్లా అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకూర్ల వెంకటేశం.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 2.** యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేశం గౌడ్ గారి సమక్షంలో నూతన జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారావు, జిల్లా కార్యదర్శి శ్రీరాములు, వంగూరు పాండు, తుంగతుర్తి రంగారావు, రఘు సురేష్, శ్రీమతిమంజుల, దుర్గ ప్రసాద్, చారి, సురేష్, విజయ్, యాదయ్య, శ్రీమతి అఖిల తదితరులు పాల్గొన్నారు

# మంగపేట మండలంలో ఘనంగా జెండా ఆవిష్కరణ.

- **"ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..."**
- **"ఐకమత్యానికి మారుపేరుగా మారిన మంగపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు."**

**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్."** ములుగు జిల్లా మంగపేట మండలం కేంద్రంలోని వైయస్ఆర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో అమరుల ప్రాణత్యాగాన్ని చూడలేక మరే ఒక్కరూ కూడా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అమరుల వద్ద అని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి నేటికీ 12 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తెలుపుతున్నాం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత ప్రజా సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ నీళ్ళు, నిధులు, నియామకాలు అనే స్లోగన్ తో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి కల్వకుంట్ల కుటుంబ పాలనతో రాష్ట్ర ఏర్పాటు ముందు కల్వకుంట్ల ఆస్తులు ఎంత ఈరోజు వారి ఆస్తులు ఎంత నీళ్ల పేరుతో కాలేశ్వరం ప్రాజెక్టు వేలకోట్ల కుంభకోణం, నియామకాల పేరుతో ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి పేపర్ లీకేజీలు చేసిన సంఘటనలు విద్యార్థుల జీవితాలతో చెలగాటశీ ఆడటం ఆడింది టి.ఆర్.ఎస్ పార్టీ, ఇక నిధుల విషయానికొస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పుడు మిగులు బడ్జెట్ తో అప్పచెప్పారు కానీ 10 ఏళ్లు పాలించి కడుపులో ఉన్న బిడ్డ మీద కూడా అప్పు కట్ట పెట్టిన బాధ్యత టిఆర్ఎస్ పార్టీది, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది వాస్తవంగా కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ సర్కార్ ఏర్పాటు అయిన దగ్గర నుండి రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ, రాష్ట్ర నలుమూలల ఆడబిడ్డలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పేదవాడు గుడిసెలో ఉండకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను ప్రవేశపెట్టింది మన ప్రజా ప్రభుత్వం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆనాడు అరివేస్తే ఉరి అని చెప్పిన కేసీఆర్ మన ప్రజా ప్రభుత్వంలో క్వింటాస్ అన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కూడా ఇస్తున్నాం, కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయాలని ఉద్దేశంతో మహిళా సోదరీమణులందరికీ వారి వారి స్వయం ఉపాధి కొరకు వడ్డీ లేని రుణాలతో పాటుగా స్వయం ఉపాధి కొరకు ప్రభుత్వాన్ని నిధులను కూడా ఇస్తుంది ప్రజా ప్రభుత్వం, అదేవిధంగా రైతన్నలను రాజును చేయాలి అనే సంకల్పంతో ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ తో పాటుగా గిట్టుబాటు ధర పెట్టుబడి సాయం కింద రైతు భరోసాతో రైతన్నకు అండగా ఉంటుంది రేవంతన్న ప్రభుత్వం అదేవిధంగా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, పదేళ్లలో కెసిఆర్ ఇవ్వని రేషన్ కార్డులను మన ప్రభుత్వంలో అర్హత కలిగిన అందరికీ రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సర్కార్ ది, ఊరూరా పల్లె పల్లెనా వాడవాడనా అభివృద్ధి చెందడానికి వందల కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణాలు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజా ప్రభుత్వం లో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా ఈ ప్రజా ప్రభుత్వం చొరవ చూపుతోందని వివరించిన మైల జయరాం రెడ్డి ఈ కార్యక్రమంలో..

జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల గ్రామ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# సీనియర్ జర్నలిస్ట్ కూరకుల గోపీ మృతి పట్ల మధిర నియోజకవర్గ విలేఖరుల సంతాపం

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మధిర : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, జనంసాక్షి దినపత్రిక బ్యూరో ఇన్‌చార్జి, సీనియర్ జర్నలిస్ట్ కూరకుల గోపీ ఆకస్మిక మృతి పట్ల మధిర నియోజకవర్గానికి చెందిన విలేఖరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

గత కొంతకాలంగా తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడుతున్న గోపీని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. జర్నలిజం రంగంలో నిబద్ధతతో పనిచేస్తూ సహచర పాత్రికేయుల ఆదరణ పొందిన గోపీ మృతి వార్త జర్నలిస్టు వర్గాలను విషాదంలో ముంచెత్తింది.

ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ విలేఖరులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, గోపీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జర్నలిజం రంగానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.



ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## బి.ఆర్.ఎస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా అవతరణ దినోత్సవం వేడుక



- **"ములుగు జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు"**
- **"ఈ కార్యక్రమంలో పాల్గొన్న ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి"**

**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్."** తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ములుగు జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబుతో కలిసి ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి పాల్గొన్నారు....

ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు సంయుక్తంగా మాట్లాడుతూ.. మన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో, ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ సంబరాలు పండుగలా జరుగుతున్నాయని తెలిపారు. నాడు ప్రాణాలకు తెగించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మన తెలంగాణ జాతి పిత, గౌరవనీయులు కేసిఆర్ స్ఫూర్తితో మన అస్తిత్వాన్ని చాటుతూ ఊరూరా గులాబీ జెండా రెపరెపలాడిందని కొనియాడారు....ఈ సందర్భంగా కేసిఆర్ గారు ముఖ్యమంత్రిగా చేసిన అద్భుతమైన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను వారు గుర్తు చేసుకున్నారు. కేసిఆర్ గారు కేవలం రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, పదేళ్ల పాలనలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపారని కొనియాడారు...రైతు బాంధవుడు: 'రైతుబంధు', 'రైతుబీమా' పథకాలతో రైతులకు కొండంత అండగా నిలిచారని, ఉచిత విద్యుత్ అందించి ఎండకాలంలోనూ ఎండిపోని పచ్చటి పొలాలను తయారు చేశారని గుర్తు చేశారు..

భగీరథుడి ప్రగతి కాళేశ్వరం లాంటి అద్భుత ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు నీళ్లిచ్చిన అపర భగీరథుడు కేసిఆర్ గారు అని, 'మిషన్ భగీరథ' ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించిన మహానుభావుడని కొనియాడారు...ఇంటింటికీ సంక్షేమం 'ఆసరా' పింఛన్లతో అవ్వాతాతలకు, 'కళ్యాణలక్ష్మి', 'షాదీముబారక్' పథకాలతో పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు పెద్దన్నలా నిలిచారని ప్రశంసించారు....విద్య, వైద్య రంగాలు: గురుకుల విద్యాలయాల ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యను అందించారని, 'కేసిఆర్ కిట్' తో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మార్చారని గుర్తు చేశారు.నాడు కేసిఆర్ అహోరాత్రులు శ్రమించి నిర్మించిన బంగారు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి, పార్టీ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కదలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు...

మన జెండా మన గడ్డ మన తెలంగాణ అనే నినాదంతో జిల్లాలోని గులాబీ సైనికులు, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, పి.ఏ.సి. ఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సంబరాలను విజయవంతం చేసినందుకు వారు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వలిగొండ స్థానిక గ్రంథాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 2.** పిట్టల ఆంజనేయులు గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి గారు, ఉప సర్పంచ్ మాధవి గారు స్థానిక వార్డు సభ్యుడు కౌడే కృష్ణ ,కూర శ్రీనివాస్, దంతూరి అరుణ్ కుమార్, బల్గూరి నరేందర్ రెడ్డి, పల్లెర్ల లక్ష్మయ్య, పబ్బు అరుంధతి, మైసొల్ల మాధవి, వలిగొండ మండల పార్టీ అధ్యక్షుడు జానకి రాములు ,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్ కుమార్ ,వలిగొండ బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి అలాగే మాజీ సభ్యులు మైసొల్ల యాదగిరి ,పబ్బు శ్రీకాంత్కురు తదితరులు పాల్గొన్నారు.ద

## అనారోగ్యంతో మృతి చెందిన అబ్బి సాయిలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

యువ నాయకుడు బేరి శ్రీనివాసులు



**సి కే న్యూస్ షాద్ నగర్ :జూన్ 2** :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన పిప్పాలా అబ్బి సాయిలు అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు బేరి శ్రీనివాసులు వెంటనే స్పందించి అబ్బి సాయిలు అంత్యక్రియల నిమిత్తం రూ. 10.000/- మృతిడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అబ్బి సాయిలు మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రేపల్లెవాడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ.

పదవి విరమణ పొందిన అంగడీ కృష్ణను సన్మానించిన గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరుపుకున్న రేపల్లెవాడ గ్రామ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ మడిపల్లి అంబికా రాంప్రసాద్, భారత సైన్యంలో పనిచేసే పదవి విరమణ పొందిన అంగడి కృష్ణ ని ఘనంగా సన్మానించిన రేపల్లెవాడ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంధం చిన్నకృష్ణ,గ్రామ సెక్రటరీ రామారావు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు